అల్లుకున్న అందం



భైంసాటౌన్: సాధారణంగా ప్రకృతి దృశ్యాలు మనసును కట్టిపడేస్తాయి. పట్టణ శివారులోని భైంసా–బాసర మార్గంలో ఓ భారీవృక్షం ఆకులు రాలి కళావిహీనంగా మారింది. ఇటీవలి వర్షాలకు ఈచెట్టు పక్కన తీగజాతి మొక్కలు ఏపుగా పెరిగి కొమ్మలను అల్లుకున్నాయి. దీంతో ఈ చెట్టు చూపరులకు ఆహ్లాదం పంచుతోంది.

పచ్చదనం కనుమరుగు



భైంసారూరల్: పచ్చదనం పెంచేందుకు గతంలో నాటిన మొక్కలను సంరక్షించడంతో నేడు చెట్లుగా పెరిగి ప్రజలకు ఆహ్లాదం పంచుతున్నాయి. కానీ భైంసా మండలం మిర్జాపూర్ గ్రామ సమీపంలో ప్రధాన రహదారిపై పచ్చదనంతో కళకళలాడుతున్న చెట్లను విద్యుత్ లైన్ ఏర్పాటు కోసం ఇలా నరికివేశారు. స్తంభాలు అమర్చేందుకు కొమ్మలు తొలగించాల్సిన అధికారులు మొత్తం చెట్లనే తొలగించడంతో ఇలా మోడువారి కనిపిస్తోంది.

గుంతలు పూడ్చరూ..



లక్ష్మణచాంద: మండలంలోని వడ్యాల్ నుంచి కనకాపూర్ వెళ్లే మార్గంలో సరస్వతి కాల్వ వంతెన వద్ద రోడ్డు గుంతలమయంగా మారింది. చిన్నపాటి వర్షాలకు రోడ్డుపైకి వరద చేరుతోంది. దీంతో గుంతలు తెలియక వాహనదారులు కింద పడుతున్నారు. అధికారులు స్పందించి వంతెనపై గుంతలు పూడ్చాలని ప్రజలు కోరుతున్నారు.

క్లుప్తంగా

నేడు విద్యుత్ అంతరాయం

భైంసాటౌన్: మరమ్మతుల నేపథ్యంలో కుభీర్, కల్లూర్, ఐపీడీఎస్ 33 కేవీ ఫీడర్ల పరిధిలోని పలు ప్రాంతాల్లో గురువారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఈ ఆదిత్య ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని.. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

ఆర్వో ప్లాంట్ విరాళం



నీటిని అందిస్తున్న మోహన్‌రావు పటేల్

భైంసారూరల్: విద్యార్థులు లక్ష్యం నిర్దేశించుకొని ముందుకు సాగాలని ప్రజా ట్రస్ట్ చైర్మన్ మోహన్‌రావు పటేల్ అన్నారు. బుధవారం మండలంలోని మహాగాం జెడ్పీఉన్నత పాఠశాలకు ప్రజాట్రస్ట్ తరఫున రూ.40 వేల విలువైన ఆర్వో ప్లాంట్ అందించారు. కార్యక్రమంలో ఎంఈఓ సుభాష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్‌ను సరిచేశారు..



సాక్షి ఎఫెక్ట్..

దస్తురాబాద్: మండలంలోని పేర్కపల్లె గ్రామ సమీపంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ తక్కువ ఎత్తులో ఉండి ప్రమాదకరంగా మారింది. దీ నిపై ఈనెల 14న సాక్షిలో ఈ ట్రాన్స్‌ఫార్మర్‌తో ముప్పే శీర్షికన ప్రచురితమైన కథనానికి ఏడీఈ టి.శ్రీనివాస్ స్పందించారు. సిబ్బంది తో స్తంభం ఏర్పాటు చేయించి ట్రాన్స్‌ఫార్మర్ ను ఎత్తులో బిగించి సమస్య పరిష్కరించారు.

వంద గొడుగులు పంపిణీ



గొడుగులు అందిస్తున్న శ్రీనివాస్

నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రానికి చెందిన నిర్మల వివేకానంద సేవాసమితి ఆధ్వర్యంలో గాంధీ కూరగాయల మార్కెట్‌లో బుధవారం చిరువ్యాపారులకు వంద గొడుగులు పంపిణీ చేశా రు. వర్షాకాలం నేపథ్యంలో చిరువ్యాపారులకు ఇబ్బంది కలుగకుండా గొడుగులు అందించినట్లు డాక్టర్ శ్రీనివాస్ తెలిపారు. సేవా సమితి అధ్యక్ష, ప్ర ధాన కార్యదర్శులు కూన రమేశ్, గంగిశెట్టి ప్ర వీణ్, సభ్యులు చార్టెడ్ అకౌంటెంట్ సాయి ప్ర సాద్, శ్రీధర్, హరీశ్, మహేశ్, వినోద్, నిఖిల్, గజేందర్, మొయిజ్, అనూప్ పాల్గొన్నారు.

నిందితుడి అరెస్ట్

బాసర: వ్యక్తి మరణానికి కారణమైన ఆటో డ్రైవర్ నరసయ్యను కుభీర్ మండలం గొడిసెరాలో అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు. మండలకేంద్రంలోని శారదనగర్‌కు చెందిన కార్తీక్‌రావు ఈనెల3న సాయంత్రం వాకింగ్ చేస్తుండగా.. బాసరకే చెందిన బేల్దారి నరసయ్య మద్యం సేవించి అజాగ్రత్తగా ఆటో నడిపి ఢీకొట్టాడు. గాయపడిన కార్తీక్‌రావు ఈనెల 19న హైదరాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో చి కిత్స పొందుతూ మృతి చెందాడు. బాధిత కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు న మోదు చేసుకున్నారు. అతడి డ్రైవింగ్ లైసెన్స్ రద్దుకు సిఫార్సు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

జూదరుల అరెస్ట్

కుంటాల: మండలంలోని కల్లూరు జాతీయ రహదారి పక్కన పేకాట స్థావరంపై బుధవారం పోలీసులు దాడి చేశారు. ఎనిమిది మంది జూదరులను అరెస్టు చేసినట్లు ఎస్సై అశోక్ తెలిపారు. వీరి నుంచి రూ.6,900 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై వెల్లడించారు. పేకాట స్థావరాన్ని భైంసా గ్రామీణ సీఐ నైలునాయక్ పరిశీలించారు.

ప్రాణాలు కాపాడిన పోలీసులు

బాసర: నిజామాబాద్‌కు చెందిన భాస్కర్ బుధవారం బాసరలోని గోదావరిలో దూకేందుకు యత్నించగా బాసర పోలీసులు కాపాడారు. గోదావరి ఘాట్ల వద్ద గస్తీలో ఉన్న ఎస్సై శ్రీనివాస్, బ్లూ కోల్ట్ సిబ్బంది భాస్కర్‌ను అడ్డుకొని కౌన్సెలింగ్ నిర్వహించారు. కుటుంబసభ్యులను రప్పించి అతడిని అప్పగించారు. సిబ్బంది మోహన్‌సింగ్, దినేశ్, గగన్, వెంకటరమణ, రత్నాకర్ ఉన్నారు.

బాసరలో విద్యుత్ కష్టాలు

బాసర:మండలవ్యాప్తంగా బుధవారం రాత్రి 7:30 గంటల నుంచి 10:30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు, ట్రిపుల్ ఐటీ కళాశాలలో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. చిన్నపాటి వర్షానికి విద్యుత్తు నిలిచిపోవడంతో అవసరాలు తీర్చుకునేందుకు అవస్థలు పడ్డారు. విద్యుత్ అధికారులను ఫోన్‌లో సంప్రదిస్తే నిర్లక్ష్యంగా సమాధానమిచ్చారని స్థానికులు తెలిపారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి



సభ్యత్వం నమోదు చేయిస్తున్న నాయకులు



లక్ష్మణచాంద: వినతిపత్రం ఇస్తున్న నాయకులు

కుంటాల: పీజీటీలకు పదోన్నతులు, కారుణ్య నియామకాలు, హెల్త్‌కార్డులు, మ్యాచింగ్ గ్రాంట్, పోస్టుల భర్తీ తదితర ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పీఆర్టీ యూ తరఫున కృషి చేస్తానని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బీవీ రమణరావు పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఆదర్శ పాఠశాలలో పీఆర్టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పీఆర్టీయూ మండల కన్వీనర్ అంబకంటి సతీశ్, ప్రిన్సిపాల్ నవీన్‌కుమార్, అసోసియేట్ రాష్ట్ర అధ్యక్షులు సిద్ధిరాం, మండల ప్రధాన కార్యదర్శి కొండా ప్రవీణ్‌కుమార్, నవీన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లక్ష్మణచాంద: ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు తదితర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం మండలకేంద్రంలోని తన కార్యాలయంలో తహసీల్దార్ సరితకు యూటీఎఫ్ నాయకులు వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శంకర్, అశోక్ మాట్లాడారు. జీవో నెంబర్ 25ను సవరించి ప్రతి పాఠశాలలో కనీసం ఇద్దరు ఉపాధ్యాయులను, 40 మంది విద్యార్థులు ఉన్నచోట తరగతికో టీచర్‌ను నియమించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు దాసరి శంకర్, ప్రధాన కార్యదర్శి పెంట అశోక్, డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మహేంద్రచారి, యూటీఎఫ్ నాయకులు బాపురెడ్డి, రాథోడ్ దిలీప్, నారాయణవర్మ, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలి



భైంసారూరల్: నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

భైంసారూరల్: స్వాతంత్య్రం, దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలని మండలంలోని చుచుంద్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం సురేశ్ అన్నారు. బుధవారం పాఠశాలలో స్వాతంత్య్ర సమరయోధులు బాలగంగాధర్ తిలక్, చంద్రశేఖర్ ఆజాద్ జయంతి నిర్వహించారు. ఉపాధ్యాయులు గణపతి, పండరి, రాజేశ్వర్, విద్యార్థులు పాల్గొన్నారు.

కుంటాల: మండలకేంద్రంలోని సృజన విద్యానిలయం పాఠశాలలో చంద్రశేఖర్ ఆజాద్, బాలగంగాధర్ తిలక్ జయంతి నిర్వహించారు.ప్రిన్సిపాల్ కొత్తకాపు గంగన్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఖానాపూర్: పట్టణంలో సేవాభారతి ఆధ్వర్యంలో చంద్రశేఖర్ ఆజాద్, బాలగంగాధర్ తిలక్ జయంతి నిర్వహించారు. ఈసందర్భంగా వారి చిత్రపటాలకు నివాళులర్పించారు. కార్యక్రమంలో లోకేశ్, ఉదయ్, రాజు, బన్నీ తదితరులున్నారు.

ఆపదలో దాతల అండ

నిర్మల్: నర్సాపూర్ (జి) మండలంలోని తురాటి గ్రామానికి చెందిన కోమటి లావణ్య–ముత్యం దంపతుల కుమారుడు చిరు చంద్ర ఇటీవల ప్రమాదవశాత్తు బైక్‌పై నుంచి పడగా తలకు తీవ్ర గాయమైంది. కుటుంబసభ్యులు అతడిని నిజామాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా అక్కడి వైద్యులు తలకు శస్త్రచికిత్స చేశారు. సర్జరీ అనంతరం చిరుచంద్ర కోమాలో ఉన్నాడు. వైద్యఖర్చుల కు మనసున్న మహారాజులు సాయం అంది స్తున్నారు. దాతలు, తురాటి గ్రామస్తులు ఫోన్‌పే ద్వారా బుధవారం నాటికి రూ.లక్ష సాయం అందించి మానవత్వం చాటుకున్నారు.

ఫొటో, వీడియోగ్రాఫర్ల సంఘం జిల్లా కార్యవర్గం

నిర్మల్‌టౌన్: జిల్లాకేంద్రంలోని దివ్యగార్డెన్‌లో బుధవారం జిల్లా ఫొటో, వీడియోగ్రాఫర్ల సంక్షేమ సంఘం ఎన్నికలు నిర్వహించారు. ఆ సంఘం జిల్లా అధ్యక్షుడిగా వంశీ, ఉపాధ్యక్షుడిగా నర్సయ్య, ప్రధాన కార్యదర్శిగా ప్రవీణ్, కోశాధికారిగా శ్రీనివాస్ దేశ్‌ముఖ్, సంయుక్త కార్యదర్శిగా వినీత్, సలహా సభ్యులుగా రమేశ్, వినయ్, సంపత్ తదితరులు ఎన్నికయ్యారు. ఫొటో, వీడియోగ్రాఫర్ల సమస్యలపై పోరాడుతామని సభ్యులు పేర్కొన్నారు.

చిన్నారికి పరామర్శ

కుభీర్: మండలంలోని కస్రా గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం ఫ్యాను విరిగి విరాజ్ (3) అనే చిన్నారిపై పడగా అతడి తలకు గాయాలయ్యాయి. అంగన్‌వాడీ సి బ్బంది ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్యం చేయించా రు. బుధవారం తహసీల్దార్ శివరాజ్ బాలుడి ఇంటికి వెళ్లి అతడి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. బాలుడి వైద్యఖర్చులు ప్రభుత్వమే భరిస్తుందన్నారు. మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో ఫ్యాన్లను పరిశీలించాలని సిబ్బందిని ఆదేశించారు. ఐసీడీఎస్ సీడీపీవో రాజశ్రీ, సూపర్‌వైజర్ సుజాత, ఆర్‌ఐ నరేశ్, అంగన్‌వాడీ టీచర్ అరుణ తదితరులు ఉన్నారు.

పథకాలు సద్వినియోగం చేసుకోండి



కుట్టుమిషన్ అందిస్తున్న ఎమ్మెల్యే రామారావు పటేల్

భైంసాటౌన్: ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ముధోల్ ఎమ్మెల్యే పి. రామారావు పటేల్ అన్నారు. ఇందిరా మహిళా శక్తి పథకం కింద కుభీర్‌కు చెందిన గోరెకర్ అంజనకు కుట్టుమిషన్ మంజూరవగా బుధవారం పట్టణంలోని ఎస్ఎస్ కాటన్‌లో ఎమ్మెల్యే అందజేశారు. ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో క్రిస్టియన్ మైనారిటీ కేటగిరిలో ఒకే దరఖాస్తు రాగా.. ఆమెకు మంజూరైన మిషన్ అందించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మోహన్‌సింగ్, మాజీ ఎంపీపీ రజాక్, నాయకులు భీంరావు, వెంగల్‌రావ్, శంకర్, ఖత్‌గాం మాజీ సర్పంచ్ రాజు, మారుతిపటేల్ ఉన్నారు.

28లోపు నివేదిక ఇవ్వకుంటే ఆందోళన



తహసీల్దార్‌కు విన్నవిస్తున్న నాయకులు

ఖానాపూర్: పట్టణంలోని కుమురం భీం చౌరస్తాలోని ప్రభుత్వ భూమిని సర్వే చేసి ఈనెల 28లోపు నివేదిక అందించకుంటే.. ఈనెల 31న అక్కడే ఆందోళనలు చేస్తామని ఇంటిగ్రేటెడ్ స్కూల్ సాధన జేఏసీ కన్వీనర్ నంది రామయ్య, కో–కన్వీనర్ ఆకుల శ్రీనివాస్ పేర్కొన్నారు. పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సుజాతను బుధవారం జేఏసీ ఆధ్వర్యంలో కలిశారు. 110 ఎకరాల ప్రభుత్వ భూమి సర్వే చేయాలని విన్నవించారు. ఆందోళనలకు ఖానాపూర్, కడెం, పెంబి, దస్తురాబాద్ మండలాల ప్రజలు తరలిరావాలని కోరారు. జేఏసీ గౌరవ అధ్యక్షులు సాగి లక్ష్మణ్‌రావు, ప్రణయ్, రవీందర్, నారాయణ, బీసీ రమేశ్, కిషన్, శ్రావణ్, రాజేశ్వర్ ఉన్నారు.

సంక్షిప్త వార్తలు

నాందేవ్ మహరాజ్ పుణ్యతిథి

భైంసాటౌన్: పట్టణంలోని మేరుసంఘం ఆధ్వర్యంలో బుధవారం సంత్ నాందేవ్ మహరాజ్ 675వ పుణ్యతిథి నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు పలువురు మాట్లాడుతూ.. సంత్ నాందేవ్ మహరాజ్ సేవలు, పండరీపురంలోని పాండురంగని ప్రియ భక్తుడిగా ఆయన కీర్తనలు గుర్తు చేసుకున్నారు. అనంతరం సత్యనారాయణ వ్రతం నిర్వహించారు. మేరు సంఘం పట్టణ అధ్యక్షుడు సరికొండ గంగాధర్, ప్రధాన కార్యదర్శి సాయినాథ్, సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రిన్సిపాల్‌కు సన్మానం

భైంసాటౌన్: పట్టణంలోని జీఆర్‌పీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె.బుచ్చయ్యను డిగ్రీ గెస్ట్ లెక్చరర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం సన్మానించారు. ఇటీవల కళాశాలలో గెస్ట్ లెక్చరర్ పోస్టులను కోర్టు ఉత్తర్వుల మేరకు నిష్పక్షపాతంగా భర్తీ చేసిన సందర్భంగా ఆయనను సన్మానించినట్లు అసోసియేషన్ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కోఆర్డినేటర్ కమిటీ సభ్యుడు రామ్మోహన్, అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సురేందర్, జనరల్ సెక్రెటరీ మాతంగి రాజు తదితరులున్నారు.

నాయకత్వ లక్షణాలు పెంచుకోవాలి

సోన్: విద్యార్థులు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని మండలంలోని కడ్తాల్ ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం రాజులదేవి రమేశ్‌బాబు అన్నారు. బుధవారం ప్రాథమిక పాఠశాలలో బాల శక్తి కార్యక్రమం ఏర్పాటు చేశారు. విద్యార్థులతో కథలు, నాటికలు, జనరల్ నాలెడ్జ్ ప్రశ్నలు, జవాబులు, పొడుపు కథలు చెప్పించారు. ఉపాధ్యాయులు మంగమ్మ, రాధ పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ

భైంసారూరల్: మండలంలోని దేగాం గ్రామంలో తన నివాసంలో మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి బుధవారం పలువురికి సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. భైంసా పట్టణానికి చెందిన ఫరీద్‌కు రూ.37,500, సమ్రీన్ బేగంకు రూ.60వేలు, జి.రాజుకు రూ.39వేలు, కుంటాల మండలంలోని దౌనెల్లికి చెందిన గోపు సునీతకు రూ.56వేలు, గంగామణికి రూ.38,500 విలువైన చెక్కులు మంజూరయ్యాయి. సదరు చెక్కులను బాధిత కుటుంబీకులకు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు ఫారూఖ్ అహ్మద్, ఖాలీద్‌ఖాన్, సుధాకర్, శ్రీనివాస్ రెడ్డి, హైమద్, సాయికిరణ్ తదితరులు ఉన్నారు.

మహిళా ప్రయాణికులకు సన్మానం

భైంసాటౌన్: మహాలక్ష్మి పథకంలో భాగంగా ఆర్టీసీ బస్సుల్లో ర200కోట్ల మహిళా ప్రయాణికుల లక్ష్యం చేరుకున్న నేపథ్యంలో సంస్థ ఎండీ సజ్జనార్ ఆదేశాల మేరకు బుధవారం పట్టణంలోని బస్టాండ్‌లో కృతజ్ఞత సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మహిళా ప్రయాణికులను పుష్పగుచ్ఛం, శాలువాతో సన్మానించారు. డీఎం హరిప్రసాద్, అసిస్టెంట్ మేనేజర్ భారతి, సిబ్బంది పాల్గొన్నారు.

బీజేపీ జెండా ఎగురవేయాలి

నిర్మల్: స్థానికసంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించి పార్టీ జెండా ఎగురవేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి సామ రాజేశ్వర్‌రెడ్డి పిలుపునిచ్చారు. నర్సాపూర్ (జి)మండల కేంద్రంలోని పద్మశాలి సంఘంలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యకర్తల సన్నాహక సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు బర్కుంట నరేందర్, మండల ప్రధాన కార్యదర్శి మహిపాల్, చెన్న మహేశ్, సురేశ్, సాయన్న, ఠాకూర్ అర్జున్, దత్తురాం, భోజన్న, చందుగౌడ్, పల్లపురాజు, అశోక్, సంతోష్ పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమి కాపాడాలి

లోకేశ్వరం: మండలంలోని ధర్మోర శివారులో కబ్జా చేస్తున్న ప్రభుత్వ భూమిని సర్వే చేసి కాపాడాలని ధర్మోర వీడీసీ సభ్యులు డిమాండ్ చేశారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సర్ఫరాజ్ నవాజ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వీడీసీ సభ్యులు మాట్లాడుతూ ధర్మోర గ్రామ శివారులోని 187/1 సర్వే నంబరులో 24 ఎకరాల 11 గుంటల ప్రభుత్వ భూమిని కొందరు కబ్జా చేస్తున్నారని పేర్కొన్నారు. మామిడి నారాయణ్‌రెడ్డి, అనిల్‌కుమార్, శ్రీనివాస్‌గౌడ్, సుదర్శన్, నర్సయ్య, భూమన్న, ప్రశాంత్, మునీర్, ధర్మన్న, భూమన్న, సాయన్న, రవి, చింటు ఉన్నారు.

టేలాలు తొలగించొద్దు

ఖానాపూర్: పట్టణంలోని అటవీశాఖ కార్యాలయం ఎదుట ఏళ్ల కింద ఏర్పాటు చేసుకున్న చిరువ్యాపారుల టేలాలను మున్సిపల్ అధికారులు తొలగించొద్దని మాజీ సర్పంచ్ ఆకుల శ్రీనివాస్ అన్నారు. బుధవారం పట్టణంలోని చిరువ్యాపారులు, మాజీ సర్పంచ్‌తో కలిసి మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్‌ను కలిసి విన్నవించారు. ఈసందర్భంగా శ్రీనివాస్ మాట్లాడారు. బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ అంకం మహేందర్, భజరంగ్‌దళ్ జిల్లా సంయోజక్ కాశవేణి ప్రణయ్, బీజేపీ నాయకులు ఎనగందుల నారాయణ, వ్యాపారులు ఉన్నారు.

ఫర్టిలైజర్ దుకాణం తనిఖీ

ఖానాపూర్: పట్టణంలోని గ్రోమోర్ ఫర్టిలైజర్ దుకాణాన్ని బుధవారం తహసీల్దార్ సుజాత, ఏవో జగదీశ్వర్‌తో కలిసి తనిఖీ చేశారు. ఎరువులు, విత్తనాలు, క్రిమి సంహారక మందులు తదితర నిల్వలు, రికార్డులను పరిశీలించారు. కొనుగోలుదారుకు తప్పనిసరిగా రసీదు ఇవ్వాలని సూచించారు

డ్రైవర్లు నిబంధనలు పాటించాల్సిందే

బాసర: ఆటోడ్రైవర్లు నిబంధనలు పాటిచకుంటే లైసెన్సు రద్దు చేస్తామని ఎస్సై శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం మండలకేంద్రంలో శ్రీ జ్ఞాన సరస్వతి మద్దూర్ ఆటో యూనియన్ డ్రైవర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్సై మాట్లాడారు.

పెండింగ్ కేసులు సత్వరం పరిష్కరించాలి

- పోలీసులపై నమ్మకం కలిగించాలి
- ఏఎస్పీ రాజేశ్‌మీనా



పోలీస్‌స్టేషన్‌లో సీజ్ చేసిన వస్తువులు పరిశీలిస్తున్న ఏఎస్పీ రాజేశ్‌మీనా

సారంగపూర్: పెండింగ్ కేసులు సత్వరం పరిష్కరించి.. పోలీసులంటే ప్రజలకు నమ్మకం కలిగించాలని ఏఎస్పీ రాజేశ్ మీనా అన్నారు. బుధవారం సారంగపూర్ పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా సిబ్బంది వివరాలు, మండల భౌగోళిక స్థితి, నేరాల గురించి ఎస్సై శ్రీకాంత్‌ను అడిగి తెలుసుకున్నారు. పోలీస్‌స్టేషన్ రికార్డుల గది, రికార్డుల నిర్వహణతీరు, సీజ్ చేసిన వాహనాలు, వస్తువులను పరిశీలించి సిబ్బందితో మాట్లాడారు. పోలీస్‌స్టేషన్ పరిధిలో రౌడీషీటర్ల వివరాలు, హిస్టరీ షీట్లు పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. అంతకుముందు ఆయనకు రూరల్ సీఐ కృష్ణ, ఎస్సై శ్రీకాంత్ పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. కార్యక్రమంలో సిబ్బంది తదితరులు ఉన్నారు.

‘విద్య, వైద్య రంగాల్లో కాంగ్రెస్ విఫలం’

- విశారదన్ మహరాజ్



భోజనం ఎలా ఉందని విద్యార్థులను అడిగి తెలుసుకుంటున్న విశారదన్ మహరాజ్

నిర్మల్: విద్య, వైద్య రంగాల్లో సౌకర్యాలు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ విశారదన్ మహరాజ్ అన్నారు. బుధవారం నర్సాపూర్(జి) మండలకేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాల, 30 పడకల సామాజిక ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నాసిరకం బియ్యంతో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వండిపెడుతున్నారని అన్నారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని అధికారులను కోరారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మధ్యాహ్నం డాక్టర్లు లేకపోవడంతో పేదలకు వైద్యం అందడం లేదని వాపోయారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి అన్నెల లక్ష్మణ్, జిల్లా కన్వీనర్ రామగిరి రవీందర్, జిల్లా కమిటీ సభ్యులు రాజు మహరాజ్, సీహెచ్ శ్రీనివాస్, సుధాకర్, రాములు, మురళి, రాజు తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన అధికారులు



పాండ్వపూర్‌లో మొక్కలు నాటుతున్న సిబ్బంది

కడెం: వనమహోత్సవంలో భాగంగా ఎక్సైజ్ ఎస్సై అభిశేఖర్ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని పాండ్వపూర్, కన్నాపూర్, ఎలగడప గ్రామాల్లో ఈత మొక్కలు నాటారు. అనంతరం మండలంలోని ఆయా గ్రామాల్లో జరిగిన కేసుల్లో పట్టుబడిన ముగ్గురు నిందితులను బుధవారం తహసీల్దార్ ప్రభాకర్ ఎదుట బైండోవర్ చేసినట్లు ఎక్సైజ్ ఎస్సై తెలిపారు. ఇందులో ఎక్సైజ్ సిబ్బంది రషీద్, వెంకటేశ్, హరీశ్, ఇర్ఫాన్, సాయన్న, రవళి తదితరులున్నారు.

కుంటాల: మండలంలోని దౌనెల్లి శివారులోని వ్యవసాయ సబ్ మార్కెట్ గోదాం ఆవరణలో బుధవారం పండ్ల మొక్కలను నాటారు. వేప, జామ, నిమ్మ, దానిమ్మ మొక్కలను నాటినట్లు పంచాయతీ కార్యదర్శి సాయేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఏ నరేందర్, కూలీలు పాల్గొన్నారు.

ఎనిమిదేళ్లకు బడిలో చేర్పించారు..

- మానవత్వం చాటిన స్వచ్ఛంద సంస్థ
- అక్షరాలు దిద్దనున్న బాలిక



ఈద్గాం పాఠశాలలో చేరుతున్న బాలిక

నిర్మల్‌ఖిల్లా: బడీడు పిల్లలు పాఠశాలల్లో చేరాలని అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నా.. అక్కడక్కడా కొందరు పేదింటి బిడ్డలు వివిధ కారణాలతో చదువుకు దూరమవుతున్నారు. వివరాల్లోకి వెళితే.. మహారాష్ట్ర నుంచి నిర్మల్ పట్టణానికి వలసవచ్చి ఉపాధి పొందుతున్న సత్‌పుతే యశోద–జగదీశ్ దంపతులకు కూతురు మమత (8), కొడుకు సుందర్(3) ఉన్నారు. వీరు కూలీ పనులు చేసుకుంటూ భాగ్యనగర్ కాలనీలో నివాసం ఉంటున్నారు. ఇటీవల వీరి తండ్రి జగదీశ్ కుటుంబాన్ని నిర్మల్‌లోనే ఉంచి పని కోసం ముంబై సమీపంలోని భీవండికి వెళ్లాడు. ఈ దంపతుల ఇద్దరు పిల్లలకు బర్త్ సర్టిఫికెట్ లేని కారణంగా ఆధార్ నమోదు చేయించలేదు. ఈవిషయం తెలిసి ‘ససర్ష్ స్వచ్ఛంద సంస్థ సమన్వయకర్త కొమ్ము గీత ప్రత్యేక చొరవ చూపారు. స్థానిక ఈద్గాం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రాథోడ్ రోహిదాస్‌ను సంప్రదించి బుధవారం పాఠశాలలో బాలి కకు ప్రవేశం కల్పించారు. మరోవైపు బాలుడికి అంగన్‌వాడీ కేంద్రంలో ప్రవేశం కల్పించారు. అవసరమైన బ్యాగు, నోటు పుస్తకాలను స్వ చ్ఛంద సంస్థ సభ్యులు సమకూర్చారు.

బంద్ విజయవంతం

తానూరు (ముధోల్): పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో సమస్యలు పరిష్కరించాలని బుధవారం ముధోల్‌లో వామపక్ష, విద్యార్థి సంఘాలు చేపట్టిన విజయవంతమైంది. నాయకులు మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏఐపీఎస్‌యూ జిల్లా కార్యదర్శి పరమేశ్వర్, పీడీఎస్‌యూ అధ్యక్షులు వాకుమారి మహేందర్, కిరణ్ ఉదయ్, రాజారాం, నితిన్, రుద్రప్రతాప్, నిఖిల్ ఉన్నారు.

కుంటాల: విద్యారంగ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు వి.మహేందర్ పేర్కొన్నారు. వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కుంటాలలో బంద్ పాటించారు. జిల్లా ఉపాధ్యక్షుడు కిరణ్, ఏఐపీఎ స్‌యూ జిల్లా కన్వీనర్ పరమేశ్వర్, రుద్ర, ప్రతాప్, రాజా, ఆదిత్య ఉన్నారు.